ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

శనివారం 27 జనవరి 2024 | 5



విద్యార్థినుల నృత్య ప్రదర్శన



రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో జరిగిన వేడుకలో జెండా వందనం చేస్తున్న మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీశ్



తిమ్మరాజుపాలెంలో వెంకటలక్ష్మి కుటుంబీకులను ఓదార్చుతున్న భువనేశ్వరి

మీ కోసమే వచ్చా..

బాధలు తీరుస్తా..

అధైర్యపడకండి.. అండగా ఉంటాం

- 3 నియోజకవర్గాల్లో పర్యటన
- ఐదు కుటుంబాలకు పరామర్శ
- ధైర్యం చెప్పిన భువనమ్మ
- రూ.3 లక్షల చొప్పున చెక్‌లు
- వెంట నడిచిన నాయకులు
- ముగిసిన పర్యటన
- హైదరాబాద్‌కు పయనం

బిక్కవోలు/నిడదవోలు/సీతానగరం, జనవరి 26 : మనదంతా ఒకటే కుటుంబం.. మీకు ఎప్పుడు ఏ కష్ట మొచ్చినా చంద్రబాబు చలించిపోయేవారు.. తక్షణం ఆదుకునే వరకు ఆరాటపడేవారు.. అటువంటి చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెడితే మాతో సమంగా మీరంతా ఎంతో చలించిపోయారు.చంద్రబాబు పడే కష్టం, బాధలు చూసి ఆయన్ని అభిమానించి ఆరాధించే మన కుటుంబంలో ఎన్నో గుండెలు కొట్టుకోవడం ఆగిపోయాయి..అని ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ఆ గుండెల బాధను మీతో మాట్లాడి తీర్చాలని వచ్చా అన్నారు. బిక్కవోలు,సీతానగరం మండలం కాటవరం, నిడదవోలు మం డలం కలవచర్ల, పందలపర్రు, తిమ్మరాజుపాలెం గ్రామాల్లో శుక్రవారం నిజం గెలవాలి యాత్ర నిర్వహించారు.ఉదయం బిక్కవోలులో ఒక కుటుంబాన్ని పరామర్శించి అనంతరం నిడదవోలుకు వెళ్లారు.బాధిత కుటుంబీకులను పరామర్శించారు. . ధైర్యంగా ఉండండి అంటూ భరోసా ఇచ్చారు.ఒక్కో కుటుంబా నికి రూ. 3 లక్షల చొప్పున చెక్కు అందజేశారు. అనంతరం కాటవరం వెళ్లారు. అడుగడుగునా కార్యకర్తలు, నేతలు స్వాగతం పలికారు. పలు గ్రామాల్లో భారీ ఫ్లెక్స్ లు, టీడీపీ జెండాలతో పసుపుమయం చేశారు. పలువురు మహిళలు ఆమెను కలవగా వారిని ఆమె ఆప్యాయంగా పలుకరించారు.ఆమె వెంట టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మె ల్యే బూరుగుపల్లి శేషారావు తదితరులు ఉన్నారు.



బిక్కవోలులో.. ఓదార్పు

బిక్కవోలు, జనవరి 26: టీడీపీ కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చినా పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని నారా భువనేశ్వరి తెలిపారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బిక్కవోలు గ్రామంలోని రొక్కల రాణి కుటుంబీకులను పరామర్శించారు.రాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబీకులకు రూ.3 లక్షల చెక్కును అందజేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టులకు నిరసనగా దళిత నేతలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న పెదపూడి మండలం రాజుపాలెంకు చెందిన కందుకూరి పెదసత్తియ్య అస్వస్థతకు గురవ్వడంతో అతనికి భువనేశ్వరి రూ.20 వేలు సాయం అందించారు.



మీకు నేనున్నా.. కంగారొద్దు

నిడదవోలు : టీడీపీ సీనియర్ నాయకుడిగా మాజీ సర్పంచ్‌గా ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్‌గా బోగిరెడ్డి సత్యనారాయణ(బూరయ్య) సేవలు చిరస్మరణీయమని నారా భువనేశ్వరి అన్నారు. నిడదవోలు మండలం పందలపర్రులో బూరయ్య కుటుంబీకులను ఆమె పరామర్శించి ఓదార్చారు. మీరంతా ధైర్యంగా ఉండి నిజం గెలిపించాలన్నారు. మనం అంతా కష్టసుఖాల్లో కలిసే ఉంటాం.. కలిసే ప్రయాణం చేస్తాం.. అంటూ బూరయ్య భార్యను ఓదార్చారు. ఆమె వెంట పందలపర్రు గ్రామ టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు ఉన్నారు.

తిమ్మరాజుపాలెంలో..

నిడదవోలు : చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన కుసుమే వెంకటలక్ష్మి గుండెపోటుతో మృతి చెందింది. ఈ మేరకు ఆమె కుటుంబీకులను భువనేశ్వరి పరామర్శించి కుసుమే వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యురాలిని కోల్పోవడం బాధాకరమన్నారు.

నిడదవోలు : టీడీపీ అంటే నిడదవోలు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన మన్నెం శ్రీనివాసరావుకు ప్రాణం.. ఎక్కడ టీడీపీ కార్యక్రమం జరిగినా...భుజాన టీడీపీ జెండా మోస్తూ అందరికంటే ముందు ఉండేవాడు..చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై అకస్మాత్తుగా గుండె ఆగి మరణించాడు. శుక్రవారం నారా భువనేశ్వరి, శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

అభయమిచ్చి..అండగా నిలిచి



సీతానగరం : చంద్రబాబు అరెస్టుతో మృతి చెందిన కాటవరం గ్రామానికి చెందిన దాసరి హరిప్రసాద్ కుటుంబీకులను శుక్రవారం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. ముందుగా మృతుడి సోదరులు దాసరి అప్పారావు, దాసరి శ్రీనివాసరావులను ఓదార్చారు.అనంతరం రూ.3 లక్షల చెక్కు అందించారు. ఆమె వెంట ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి జవ హర్,రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బీవీఆర్‌చౌదరి ఉన్నారు.

కాటవరం వెళ్లి.. కన్నీళ్లు తుడిచి



భువనేశ్వరికి ఘన వీడ్కోలు



కోరుకొండ : జిల్లాలో "నిజం గెలవాలి" యాత్ర ముగించుకుని శుక్రవారం హైదరాబాద్ బయలుదేరిన నారా భువనేశ్వరికి మధురపూడి విమానాశ్రయం వద్ద పలువురు టీడీపీ నాయకులు వీడ్కోలు పలికారు.రాజానగరం టీడీపీ ఇన్‌చార్జ్ బీవీఆర్ చౌదరి, ఎమ్మెల్యేలు చినరాజప్ప, గోరంట్ల, మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బూరుగుపల్లి శేషారావు, మందలపు రవి, చిట్టూరి రంగారావు, పోలిన కృష్ణ, తదితరులు ఉన్నారు.

15 ఆసుపత్రులకు ప్రభుత్వం నోటీసులు

రాజమహేంద్రవరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు గురువారం నుంచి సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే.జిల్లాలో కోట్లాది రూపాయలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సుమారు 4 నెలల నుంచి బిల్లులు ఇవ్వడం లేదని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. సేవలు నిలిపివేయడంతో జిల్లాలో సుమారు 15 ఆసుపత్రులకు ప్రభుత్వం నోటీసులు ఇచ్చినట్టు సమాచారం.ఒప్పందంలో బిల్లు లు సకాలంలో ఇస్తామని తెలిపా రని, ఇవాళ బిల్లులు ఇవ్వకుండా వైద్యం చేస్తూ ఆసుపత్రులను ఎలా నిర్వహించగలమని ఆసుపత్రి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి ఆరోగ్యశ్రీ అధికారులు మాత్రం సమస్య పరి ష్కారం అవుతుందని, ఇప్పటికే కొంత మేర బిల్లులు విడుదలయ్యాయని చెబుతున్నారు .ప్రభుత్వం డీఎంహెచ్‌వో ద్వారా ఆసుపత్రు లపై ఒత్తిడి చేసే పనిలో నిమగ్న మైనట్టు సమాచారం.దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆపరేషన్లు వాయిదా పడుతున్నట్టు సమాచారం.

జనసేనలో జోష్

రాజానగరం, రాజోలు నియోజకవర్గాలపై అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటన

7

చిక్కని పెద్ద పులి

నల్లజర్ల ఫారెస్ట్‌లో అన్వేషణ



బెలూన్లు గాలిలోకి ఎగురవేస్తున్న కలెక్టర్, ఎస్పీ, రాజా, షర్మిలారెడ్డి

సమన్వయంతో ముందడుగేద్దాం!

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



కొవ్వూరు హోలీ ఏంజెల్స్ స్కూల్‌లో జెండా వందనం చేస్తున్న చిన్నారులు



దివాన్‌చెరువులో విద్యార్థినుల జెండా పండుగ



వ్యవసాయ శకటం

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 26 : జిల్లాను ప్రగతిపథంలో ముందుకు నడిపించడానికి మనందరం సమన్వయంతో పనిచేస్తూ అడుగులు వేద్దామని కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ జిల్లా ప్రగతిపై నివేదికను ఇస్తూ ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందజేయడంలో జిల్లా యంత్రాంగం సమష్టికృషితో ముందుకుసాగుతున్నదన్నారు. ఈ దిశగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, న్యాయాధికారులు, శాంతిభద్రతలను పరిరక్షిస్తున్న పోలీస్‌యంత్రాంగం, అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు, స్వచ్ఛందసంస్థల కృషి అభినందనీయమన్నారు. వ్యవసాయ, అనుబంధరంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంస్కరణలు దేశానికే ఆదర్శమని, వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకూ లక్షా 41 వేల మంది రైతు కుటుంబాలకు రూ.190 కోట్ల 36 లక్షలు సహాయాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. స్పందన, జేకేసీ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకూ 13,718 అర్జీలు అందగా 12 వేల 106 అర్జీలను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలో బంగారు కొండ పథకం కింద జిల్లాలో తొలిదశలో పోషకాహార లోపంతో బాధపడుతున్న 1283 మంది పిల్లలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో 478 మందిని సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. రుడా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ పరిధిలో తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాలకు చెందిన 26 మండలాలు, 392 గ్రామాలు, 4 పట్టణ ప్రాంతాల పరిధిలోని 3156 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద జిల్లాలో లక్షా 81 వేల 933 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. రాబోయే స్వార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ముందుగా పెరేడ్ కమాండర్ రిజర్వు పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు, సివిల్‌మెన్, ట్రాఫిక్ కంటింజెంట్, ఎస్‌టీఎఫ్ కంటింజెంట్, విమెన్ కంటింజెంట్, హోంగార్డు దళాలు కలెక్టర్‌కు గౌరవ వందనాన్ని సమర్పించారు. ప్రభుత్వ ప్రగతి శకటాల ప్రదర్శనలో వ్యవసాయశాఖ ప్రథమ బహుమతి సాధించగా, పంచాయతీరాజ్, హౌసింగ్‌శాఖ శకటాలు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. వేడుకల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలతో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, అభినయం ఆలోచింపజేశాయి. శ్రీ గౌతమి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ' అంతా కలసి మనం ఒకటే ' నృత్యగేయ ప్రదర్శనకు మొదటి బహుమతి లభించింది. బొమ్మూరు గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, ఫ్యూచర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థుల 'ఉదయించిన విప్లవ జ్యోతి ' నృత్య ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించింది. లాలాచెరువు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శన, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ట్రిప్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రదర్శన, షిర్డీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రిపబ్లిక్ డే కార్యక్రమానికి కామెంటేటర్లుగా లెక్చరర్ ఎం.శ్రీహరి, టీచర్ రమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జిల్లా ఎస్పీ పి.జగదీశ్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, ఎంపీ భరత్‌రామ్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఎమ్మెల్యే రాజా, జేసీ ఎన్.తేజ్‌భరత్, కమిషనర్ కె.దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, పోలవరం సహాయ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, సహాయ కలెక్టర్ యశ్వంత్ కుమార్, డీఆర్‌వో జి.నరసింహులు, ఆర్డీవో ఏ.చైత్రవర్షిణి, అదనపు ఎస్పీ రాజశేఖర్, పలువురు న్యాయవాదులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

43 మంది జిల్లా స్థాయి అధికారులకు అవార్డులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం 43 మంది జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్ మాధవీలత చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. కె.దినేష్‌కుమార్ (కమిషనర్), ఎన్.తేజ్‌భరత్ (జాయింట్ కలెక్టర్), జి.నరసింహులు (డీఆర్‌వో), ఏ.చైత్రవర్షిణి (ఆర్డీవో), ఎస్.సరళవందనం (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), ఎం.వెంకట సుధాకర్, (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), ఏబీవీఎస్‌వీ శ్రీనివాస్ (స్పెషల్ డిప్యుటీ కలెక్టర్, గెయిల్), వి.స్వామి నాయుడు (ఆర్‌డీ, ఏపీ టూరిజం), ఆర్.కృష్ణనాయక్ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కేఆర్‌ఆర్‌సీ), జె.సత్యనారాయణ (డీపీ వో), ఎస్.మాధవరావు (జిల్లా వ్యవసాయాధికారి), వి.కృష్ణారావు (జిల్లా ఫిషరీష్ అధికారి), కేఎస్ జ్యోతి (జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్), కె.విజయకుమారి (ఐసీడీఎస్), జి.శ్రీనివాసరావు (ఎస్‌ఈ), ఎస్‌బీవీ రెడ్డి (ఆర్‌అండ్‌బీ), ఏబీవీ ప్రసాద్ (పీఆర్),డి.బాల శంకర్రావు (ఆర్‌డబ్ల్యుఎస్), జి.పరశురాం (హౌసింగ్), టీవీఎస్‌ఎన్ మూర్తి (ఎస్‌ఈ, ఏపీఈపీడీసీఎల్), కె.వెంకటేశ్వరరావు (డీఎంహెచ్‌వో), డాక్టర్ ఎం.సనత్ కుమారి (డీసీహెచ్‌ఎస్), డాక్టర్ పి.ప్రియాంక (ఆరోగ్యశ్రీ), డాక్టర్ ఎన్.వసుంధర (జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణాధికారిణి), ఎస్.అబ్రహాం (డీఈవో), కేఎస్‌ఎంవీ కృష్ణారావు (డీటీవో), పి.విజయభాస్కర్ (జిల్లా సివిల్‌సప్లయిస్ మేనేజర్), డీఎంఎం శేషగిరి (జిల్లా స్పోర్ట్సు), పి.వీణాదేవి (డీఎల్‌డీవో), వి.శాంత మణి (డీఎల్‌డీవో, కొవ్వూరు), ఎస్.రాహుల్ (సెంట్రల్ జైలు సూపరింటెండెంట్), సీహెచ్ మార్టిన్ లూథర్ (జిల్లా ఫైర్ ఆఫీసర్), ఐ.కాశయ్య (డీపీఆర్‌వో), డీవీ ప్రసాద్ (జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్), ఎం.సుబ్రహ్మణ్యం (జిల్లా మీన్స్ అండ్ జువాలజీ అధికారి), ఎల్.అప్పలకొండ (జేడీ, జిల్లా ఎకనమిక్స్ అండ్ స్టాటస్టిక్స్ అధికారి), బి.బాలస్వామి (వీసీ, రుడా), ఎన్.సత్యనారాయణ (జిల్లా ట్రెజరీ అండ్ అక్కౌంట్స్), వై.శ్రీలత (జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్), వై.ఉమామహేశ్వరరావు (జిల్లా కోపరేటివ్), ఎం.జోస్లియా (జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు), కె.ఆనందరావు (జిల్లా రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్), ఎం.లక్ష్మీ సూర్యప్రభ (సూపరింటెండెంట్, జీజీహెచ్ రాజమహేంద్రవరం) అవార్డులు అందుకున్నారు.



వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీశ్, జేసీ తేజ్‌భరత్, కమిషనర్ దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్లు తదితరులు



గణతంత్ర వేడుకలకు హాజరైన మంత్రి వేణుతో కలెక్టర్ కె.మాధవీలత ఆమె తల్లిదండ్రులు కృష్ణారెడ్డి, రామలక్ష్మీ కుమార్తె హర్షిత.



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కమిషనర్ దినేష్‌కుమార్ చిత్రంలో ఎస్పీ, జేసీ







జనసేనలో జోష్!

- రాజోలు, రాజానగరం నియోజకవర్గాలు జనసేనకే
- అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటనతో ఆ పార్టీలో సంబరాలు
- ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనలో ఇప్పటికే మండపేట సీటు టీడీపీకి
- ఇటీవల మండపేట సభలో చంద్రబాబు నేరుగా ప్రకటన
- దీంతో జిల్లాలో మూడు సీట్ల ఒప్పందాలపై పూర్తి స్పష్టత
- వైసీపీలో అధికారిక ప్రకటనలేవీ లేకపోవడంతో అయోమయం

రానున్న సాధారణ ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడిగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఎవరికి ఎన్ని సీట్లు అనే ప్రకటన ఇప్పటివరకు రానప్పటికీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాత్రం మూడు సీట్ల విషయంలో పూర్తి స్పష్టత వచ్చేసింది. ఇటీవల మండపేటలో జరిగిన రా.. కదలిరా.. సభలో చంద్రబాబు అక్కడి నుంచి పోటీ చేసే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేరును ప్రకటించారు. దీంతో ఇక్కడి నుంచి టీడీపీ తిరిగి పోటీ చేస్తుందనేది స్పష్టమైపోయింది. అదేవిధంగా శుక్రవారం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తాము వచ్చే ఎన్నికల్లో రాజోలు, రాజానగరం నియోజకవర్గాల నుంచి పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈవిధంగా ఆ రెండు చోట్ల జనసేన బరిలోకి దిగుతున్నట్టు తేలిపోయింది. ఆయా నియోజకవర్గాల్లో పూర్తి స్పష్టత రావడంతో మండపేటలో టీడీపీ, ఇటు రాజోలు, రాజానగరంలలో జనసేన శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.

రాజానగరం జనసేనకే..

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

రాజానగరం నుంచి జనసేన పోటీ చేస్తుందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించడంతో ఆ నియోజకవర్గంలోని జనసేన సంబరాలు చేసుకుంటోంది. టీడీపీ, జనసేన ఉమ్మడిగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని చెబుతూ టీడీపీ రెండు సీట్లు ఇప్పటికే ప్రకటించినందున తాము కూడా రెండు సీట్లను ప్రకటిస్తున్నట్టు జనసేన అధినేత స్పష్టం చేశారు. అయితే అభ్యర్థి ఎవరనేది ఇంకా స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అయితే ఇక్కడ ఇంతవరకూ జనసే పార్టీ కోసం పనిచేస్తున్న బత్తుల బలరామకృష్ణ వర్గం మాత్రం తమకే టిక్కెట్టు ఖరారైనట్టు చెబుతోంది. గతంలో ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యేగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పనిచేశారు. తర్వాత నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగానూ కొనసాగారు. అనంతరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బొడ్డు వెంకట రమణ చౌదరి (బీవీఆర్ చౌదరి)ని ప్రకటించింది. దాంతో ఆయన నియోజకవర్గ బాధ్యతలను తన భుజానకెత్తుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పవన్ కల్యాణ్ రాజానగరం సీటును ప్రకటించిన సమయానికి నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా సీతానగరం మండలంలో కాటవరంలో పర్యటించిన నారా భువనేశ్వరి వెంట ఉన్నారు. పవన్‌కల్యాణ్ ప్రకటనపై ఆయన ఎలాంటి స్పందన వ్యక్తంచేయలేదు. అధిష్ఠానం సూచనల కోసం ఎదురుచూస్తున్నట్టు ఆయన వర్గీయులు చెబుతున్నారు.

వైసీపీలో అయోమయం

అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు వైసీపీ తమ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించలేదు. అయితే కాకినాడ జిల్లాలో ముగ్గురు ఇన్‌చార్జులను మార్చి కొత్త వారిని నియమించింది. అలాగే కోనసీమ జిల్లాలో పి.గన్నవరం ఇన్‌చార్జిని నియమించింది. రామచంద్రపురం నుంచి గతంలో పోటీచేసిన మంత్రి వేణును రాజమహేంద్రవరం రూరల్‌కు మార్చింది. తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి సిటీ ఇన్‌చార్జిగా భరత్‌ను నియమించగా, కొవ్వూరు నుంచి గోపాలపురం నియోజకవర్గానికి వనితను వైసీపీ అధిష్ఠానం మార్చింది.

రాజోలు మళ్లీ జనసేనకే..

మండపేట మళ్లీ టీడీపీకే..

(అమలాపురం -ఆంధ్రజ్యోతి)

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో జనసేన పోటీ చేస్తుందని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చేసిన ప్రకటన ఆ పార్టీలో జోష్ నింపింది. గతంలో జనసేన ఇక్కడి నుంచే గెలుపొందిన విషయం తెలిసిందే. టీడీపీ, జనసేన ఉమ్మడిగా పోటీచేయబోతున్న నేపథ్యంలో రాజోలు సీటు నుంచి తమ పార్టీ పోటీ చేస్తుందని పవన్ ఈ ప్రకటన చేశారు. ఇది ఆ పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపింది. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఇక్కడ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఆ పార్టీ కేడర్ భావించింది. కొన్ని నెలల కిందట ఇరుపార్టీల మధ్య పొత్తుపొడవడంతో అప్పటి నుంచి రాజోలు సీటుపై సందిగ్ధం నెలకొంది. ఎందుకంటే గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే జనసేన నుంచి రాపాక వరప్రసాదరావు ఏకైక ఎమ్మెల్యేగా గెలిచారు. తరువాత వైసీపీలో చేరారు. అయితే జనసేనకు సిట్టింగ్ స్థానమైన రాజోలు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి తిరిగి జనసేన పోటీలో ఉంటుందని ఆ పార్టీ భావిస్తూ వస్తోంది. శుక్రవారం పవన్‌కల్యాణ్ చేసిన ప్రకటనతో ఆ నియోజకవర్గంలో పూర్తి స్పష్టత వచ్చేసింది. టీడీపీ సిట్టింగ్ స్థానమైన మండపేట నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తిరిగి పోటీ చేస్తారని చంద్రబాబు ప్రకటించగా, జనసేన సిటింగ్ స్థానాన్ని పవన్‌కల్యాణ్ ప్రకటించడంతో కోనసీమ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఇక ఐదు నియోజకవర్గాల్లోనే పొత్తు ప్రకారం సీట్ల కేటాయింపు జరగాల్సి ఉంది. ఇప్పటివరకు రాష్ట్రంలో మరెక్కడా జరగని రీతిలో కోనసీమలో చెరో స్థానంలో టీడీపీ, జనసేనలు తమ అభ్యర్థులు పోటీ చేస్తారని ప్రకటించాయి. ఈ ప్రకటన వెలువడిన వెంటనే రాజోలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుతో పార్టీలోకి కీలక నేతలు మాట్లాడినట్టు సమాచారం. సూర్యారావు కీలక నేతలతో సంభాషించిన తర్వాత మౌనంగానే ఉన్నారు. కాగా రాజోలు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ జనసేన అభ్యర్థిత్వం కోసం పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. వారిలో ఒకరు సివిల్ సప్లయిస్ హోదాలో పనిచేసిన దిండి గ్రామానికి చెందిన దేవ వరప్రసాద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జనసేన పార్టీ ప్రణాళికల్లో వరప్రసాద్ కీలక పాత్ర వహించారనే ప్రచారం ఉంది. ఇప్పటికే వైసీపీ నుంచి జనసేనలో చేరిన విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బొంతు రాజేశ్వరరావుతోపాటు డాక్టర్ రాపాక రమేష్ పేర్లు వినిపిస్తున్నాయి. జనసేన అభ్యర్థినీ ఖరారుచేస్తే ఇక ఎన్నికల జోష్ ఊపందుకుంటుంది.



కేంద్ర కారాగారంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఐజీ రవికిరణ్



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

ఘనంగా గణతంత్ర దినోత్సవం

రాజమహేంద్రవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జాతికి స్వేచ్ఛా వాయువులను.. దృఢమైన రాజ్యాంగం గొడుగు కింద గర్వంగా జీవించే అదృష్టాన్ని ప్రసాదించిన మహానుభావులను కీర్తిస్తూ మువ్వన్నెల పతాకం రీవిగా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవ సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. జిల్లా కోర్టు ఆవరణలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగేశ్వరరావు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రత్యూషకుమారి పాల్గొన్నారు. కేంద్ర కారాగార ప్రాంగణంలో జైళ్లశాఖ కోస్తాంధ్ర ప్రాంత డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఎంఆర్ రవికిరణ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ రాజ్‌కుమార్, ఏఎస్ డి.రాఘవేంద్రరావు, డీఎస్ బి.రత్నరాజులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న బీఎం శ్రీనివాసరావు, ఉద్యోగులు

దివాన్‌చెరువు, జనవరి26: మన రాజ్యాంగం విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. దివాన్‌చెరువులోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో భారత గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమైన పండుగలని అన్నారు. ఈ స్ఫూర్తిని భావి తరాలకు తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్, సర్క్యులేషన్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, జిల్లా రిపోర్టర్స్ ఇన్‌చార్జి ఎస్ఎస్ఎన్ సత్యనారాయణ, ప్రొడక్షన్ ఇన్‌చార్జి ఎం.రాజేంద్ర, సిస్టమ్స్ ఇన్‌చార్జి ఎస్.శివకుమార్, సబ్‌ఎడిటర్ జి.శేషగిరిరావు, రిపోర్టర్లు పి.రమేష్‌నాగేంద్ర, వీర్రాజు, కాదంబరి శ్రీనివాస్, ఫొటోగ్రాఫర్ ఎస్.రాంబాబు, యాడ్స్ విభాగ సిబ్బంది బీవీ సుబ్రహ్మణ్యం, ఎం.రవీంద్రప్రసాద్, కె.కిరణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది జి.వీరభద్రరాజు, జి.ఈశ్వరరావు, సెక్యూరిటీ సూపర్‌వైజర్ ఎ.చిన్నకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



దేశభక్తి స్ఫూర్తి నింపిన..

150మీటర్ల జాతీయ పతాకం

రాజమహేంద్రవరం, జనవరి26(ఆంధ్రజ్యోతి): 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 150 మీటర్ల భారీ జాతీయ పతాకంతో కేశవరెడ్డి స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు భరతమాత, గాంధీజీ, సుభాశ్ చంద్రబోస్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఛత్రపతి శివాజీ, రుద్రమదేవి, కట్టబ్రహ్మన్న, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, తాంతియాతోపే వేషధారణలతో అలరించారు. పిరమిడ్ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కేశవరెడ్డి విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్.కేశవరెడ్డి తన సందేశాన్ని విద్యార్థులకు పంపించారు.





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఐడియల్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ రంజిత్... 'స్వప్నం రాల్చిన అమృతం' నాటికలో ఓసన్నివేశం

చంద్రమాంపల్లిలో ముగిసిన రాష్ట్రస్థాయి నాటిక పోటీలు

పెద్దాపురం, జనవరి 26: కాకినాడ జిల్లా పెద్దాపురం మండలంలోని చంద్రమాంపల్లి (దివిలి) గ్రామంలో స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గత మూడ్రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాటికల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి నాటిక పోటీల్లో చివరిరోజు ముఖ్య అతిథిగా ఐడియల్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ ఎం.రంజిత్ హాజరై ప్రసంగించారు. నాటక రంగాన్ని బతికించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఆర్ట్స్ అధ్యక్షుడు గొందేసి రాజా, ఇంధన బ్రహ్మానందం, దేవాడ పాపేశ్వరరావు, మంతెన సత్తిబాబు, మానేపల్లి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. కాగా చైతన్య కళాభారతీ (కరీంనగర్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వప్నం రాల్చిన అమృతం' నాటిక ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నాటికను పరమాత్ముని శివరామ్ రచన, మంచాల రమేష్ దర్శకత్వం వహించారు. అలాగే మిత్రా క్రియేషన్స్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'లక్ష్మణరేఖ దాటితే' నాటిక ఎంతగానో ఆకట్టుకుంది. దీనికి రచన కోన గోవిందరావు, ఎంఎమ్ బాషా దర్శకత్వం వహించారు. అలాగే సహృదయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నేరస్థులు' నాటిక కూడా ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నాటికకు రచన, నాగాభట్ల బాపన్నశాస్త్రి దర్శకత్వం వహించారు.



ప్రియాంక గార్డెన్స్‌లో టీడీపీ, జనసేన సమావేశంలో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న నేతలు

రా కదలిరా.. బహిరంగ సభను విజయవంతం చేద్దాం!

జిల్లా టీడీపీ- జనసేన నేతల నిర్ణయం.. నియోజకవర్గాల నుంచి కలిసి ర్యాలీతో రావాలని గోరంట్ల, దుర్గేష్ సూచన

రాజమహేంద్రవరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఈనెల 29న కాతేరులో జరిగే తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని జిల్లా టీడీపీ-జనసేన నేతలు నిర్ణయించారు. స్థానిక ప్రియాంక గార్డెన్స్‌లో శుక్రవారం రాత్రి జిల్లాలో టీడీపీ- జనసేన నేతలు సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జనసేన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, సిటీజనసేన ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం టీడీపీ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకట్రాజు, నిడదవోలు ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, రాజానగరం జనసేన ఇన్‌చార్జి బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు జనసేన ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, అనపర్తి జనసేన ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొనే సభను విజయవంతం చేయడానికి రెండు పార్టీలు సమన్వయంతో పనిచేయాలని, ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాల నుంచి రెండు పార్టీల నేతలు కలసి ర్యాలీతో రావాలని నిర్ణయించారు. జోన్- 2 కోఆర్డినేటర్ మందలపు రవికుమార్ పలు సూచనలు చేశారు. టీడీపీ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జనసేన నేత కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ బహిరంగ సభను విజయవంతం చేయడం ద్వారా జిల్లాలో ఎన్నికల శంఖారావం పూరించడంతోపాటు మన బలం కూడా నిరూపించుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు.

పూర్తిగా కాలిపోయిన గుర్తుతెలియని మృతదేహం



రంగంపేట, జనవరి, 26 : రంగంపేట మండలం పాతవీరం పాలెం గ్రామశివారులోని జీడిమామిడి తోటలో అనుమానాస్పద స్థితిలో పూర్తిగా కాలిపోయిన గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించారు. పాతవీరంపాలెం వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంపేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పి.విజయ్‌కుమార్ తెలిపారు. వివరాలు ఎవరికైనా తెలిస్తే ఎస్ఐ రంగంపేట 9440904854, సీఐ అనపర్తి 9440796538 నెంబర్లకు తెలియజేయాలని ఎస్ఐ పి.విజయ్‌కుమార్ కోరారు.

ఆ రైతు చనిపోయాడనుకొని..



రైతు పూసయ్య

రంగంపేట మండలం పాత వీరంపాలెం గ్రామానికి చెందిన రైతు శుక్రవారం గ్రామశివారు గల తన జీడిమామిడితోటలో పూర్తిగా కాలిపోయిన మృతదేహాన్ని చూసి ఓ రైతు తన బంధువులకు సమాచారం తెలపగా వారువచ్చి సెల్‌ఫోన్, మోటార్‌సైకిల్‌ను చూసి అవి కేతమళ్ళ పూసయ్యకు సంబంధించినవే అని నిర్ధారించుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొంత సమయానికి పూసయ్య వదిలివెళ్లిన అతని సెల్‌ఫోన్‌కే ఫోన్‌చేసి తనకు గాయాలయ్యాయని, బతికే ఉన్నానని చెప్పగా బంధువులంతా తిరిగి అతను దగ్గరకు వెళ్లి రాజమహేంద్రవరం ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించారు. శుక్రవారం తాను పొలంలోకి వెళ్లగా అప్పటికే అక్కడికి చంపేసి తీసుకొచ్చిన శవాన్ని గుర్తుతెలియని తీసుకురాగా, వారంతా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలించే దొంగల్లా ఉన్నారని.. వారిని ప్రశ్నించగా తనపై దాడి చేసి కొంతదూరం ఆటోలో తీసుకెళ్లి వదిలివేశారని ఆ రైతు తెలిపాడు. తను నెమ్మదిగా మెయిన్‌మీదకు వచ్చి వేరే ఫోన్‌తో తన ఫోన్‌కు ఫోన్ చేశానని తెలిపాడు.

మునికోటేశ్వరరావుకు భువనేశ్వరి కృతజ్ఞతలు



భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న మునికోటేశ్వరరావు కుటుంబ సభ్యులు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 26 : చంద్రబాబు జైలులో ఉన్న సమయంలో 52 రోజులపాటు ఆయన కుటుంబం ఇక్కడే ఉన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో షెల్టర్ ఇచ్చిన అక్కిన మునికోటేశ్వరరావును టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత మూడురోజులుగా ఉమ్మడి జిల్లాలో నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం చేరుకుని మునికోటేశ్వరరావు కుటుంబీకులను కలుసుకుని కాసేపు మాట్లాడారు. భువనేశ్వరికి సాదర స్వాగతం పలికారు. ఆమె అక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్లిపోయారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



పోగొట్టుకున్న వస్తువులను అందజేస్తున్న డిపో మేనేజర్ రామన్నదొర

గోకవరం, జనవరి 26: ప్రయాణికురాలు బస్సులో మర్చిపోయిన విలువైన వస్తువులను తిరిగి జాగ్రత్తగా ఆమెకు అందజేసిన ఆర్టీసీ కండక్టర్‌ను పలువురు అభినందించారు. గోకవరం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు గురువారం మండపేట సర్వీస్‌కు బయలుదేరి వెళ్లింది. కొత్తతుంగపాడుకు చెందిన ముచ్చిక గన్నెమ్మ ఆ బస్సులో బంగారు వస్తువులు, పట్టీలు మర్చిపోయి బస్సు దిగి వెళ్లిపోయింది. ఇది గమనించిన ఆ బస్సు కండక్టర్ శేఖర్ ఆ వస్తువులను డిపోకు తెచ్చి మేనేజర్ రామన్నదొరకు అప్పగించారు. చివరకు గన్నెమ్మకు విషయాన్ని చేరవేసి బస్సులో ఆమె మర్చిపోయిన వస్తువులను శుక్రవారం అందజేశారు. వస్తువుల విలువ రూ.60,000 ఉంటుంది.

ఏకే మల్లవరంలో బెల్ట్‌షాపుపై దాడి

100 మద్యం బాటిళ్లు స్వాధీనం

గొల్లప్రోలు రూరల్, జనవరి 26: కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో నిర్వహిస్తున్న మద్యం బెల్ట్‌షాపుపై ఎస్ఐ బాలాజీ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. పిఠాపురం, గొల్లప్రోలు ప్రాంతాల్లోని షాపులు నుంచి కొనుగోలు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించారు. 100 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని గొల్లప్రోలు పట్టణానికి చెందిన పాలిశెట్టి నాగచక్ర, ఏకే మల్లవరం గ్రామానికి చెందిన మడికి సురేంద్రలను అరెస్టు చేశారు.



గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్ఐ బాలాజీ

టీడీపీ, జనసేన వైపు చూస్తున్న 70 మంది వైసీపీ ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం, జనవరి26: టీడీపీ, జనసేన పొత్తుతో 70 మంది వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు, నేతలు టీడీపీ, జనసేన వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు వారు ఏ నిముషంలోనైనా పార్టీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పవన్‌కల్యాణ్ రాజోలు, రాజానగరం అసెంబ్లీ సీట్లను ప్రకటించగానే వైసీపీ కాపు నేతలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో కాపుల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు కేటాయించామని, విదేశీ విద్యతోపాటు అనేక కార్యక్రమాలు చంద్రబాబు చేపట్టారని గుర్తుచేశారు. కాపులకు వైసీపీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. టీడీపీ, జనసేన పొత్తుతో వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాయని చినరాజప్ప పేర్కొన్నారు.





నల్లజర్ల ఫారెస్ట్‌లో పులి అడుగు జాడలను పరిశీలిస్తున్న డీఆర్‌వో వేణుగోపాల్, సిబ్బంది

పెద్ద పులి ఆచూకీ కోసం అధికారుల అన్వేషణ

నల్లజర్ల, జనవరి 26 : తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తోంది... దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంతో అటవీశాఖ అధికారులు స్పందించారు. డీఆర్‌వో వేణుగోపాల్ తన సిబ్బందితో ఉదయం 9 గంటల నుంచే పెద్ద పులి ఆచూకీ కోసం అన్వేషణ ప్రారంభించారు. పులి పాదముద్రలు సేకరించారు. పులివెళ్లిన ప్రదేశాలను పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు పులి పాదముద్రలు ఉన్నాయి. నేల తేమశాతం లేకపోవడం వల్ల ఇసుకపైనే పులి పాదముద్రలు ఎక్కువగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. సేకరించిన ప్లగ్ మార్క్స్‌ను ఉన్నతాధికారులకు పంపించామని, త్వరలో సీసీ కెమెరా ఏర్పాటుచేసి పులిని పట్టుకుంటామని డీఆర్‌వో పేర్కొన్నారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఏజెన్సీ సమాచారం





జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టరు ప్రశాంత్‌కుమార్ (కింద) ఐటీడీఏ పీవో

ఘనంగా గణతంత్ర వేడుకలు

రంపచోడవరం, జనవరి26: ఏజెన్సీలో 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగమూర్తులు ప్రాణాలర్పించారని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీ కె.అబు సలాం, ఐటీడీఏ ఏవో డీఎన్‌వీ రమణ, డీఈవో మల్లేశ్వరరావు, ఈఈ జి.డేవిడ్‌రాజ్, పీహెచ్‌వో చిట్టిబాబు, పీఏవో రాంబాబు, సీడీపీవో సంధ్యారాణి, డీఈఈలు చైతన్య, నాగరాజు, ఎస్‌వో మార్తమ్మ, డీడీ కార్యాలయ పర్యవేక్షణాధికారి కిషోర్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రమణ, ఎం.చిన్నిబాబు పాల్గొన్నారు. అలాగూ స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు ఎస్.ప్రశాంత్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇనస్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, పరిపాలనాధికారిణి మడకం సావిత్రి పాల్గొన్నారు. అదేవిధంగా ఏపీ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల(బాలురు)లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ అలీషా ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన విన్యాసాలు అలరించాయి. వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, మాదే రామచంద్రరావు, పీడీ రాజు, పీఈటీ చిన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

చింతూరు, జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం చింతూరు మండలంలో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ ప్రాంగణంలో పీవో కావూరి చైతన్య మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజా సేవలో అంకిత భావంతో విధులు నిర్వర్తించిన వివిధ శాఖలకు చెందిన అధికారులకు, ఉద్యోగులకు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య ఏఎస్పీ రాహుల్‌మీనా, డీఎఫ్‌వో పుష్ప చైతన్యలు ప్రసంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోతుగూడెంలో వేడుకలు



కబడ్డీ ప్లేయర్‌కు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మోతుగూడెం, జనవరి26: చింతూరు మండలం మోతుగూడెంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ జాతీయజెండాను ఎగురవేశారు. మోతుగూడెం పంచాయతీ కార్యాలయంలో జాతీయజెండాను కార్యదర్శి రవినాయక్ ఎగురవేశారు. మోతుగూడెం డీఏవీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.రఘురాం జాతీయజెండా ఎగురవేశారు. అనంతరం కబడ్డీ జాతీయస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన డీఏవీ పాఠశాల విద్యార్థులకు మెడల్స్, బహుమతులు చీఫ్ ఇంజనీర్ చేతులమీదుగా అందజేశారు. యూనియన్ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్, ఫారెస్ట్ ఆఫీస్, హాస్పటల్స్ వద్ద జెండాలు ఆవిష్కరించారు.

వరరామచంద్రాపురంలో..

వరరామచంద్రాపురం, జనవరి 26: మండలంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్ శ్రీధర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫణీంద్రరెడ్డి, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ శ్రీనివాస్, ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు, ఇందిరా క్రాంతిపథం కార్యాలయంలో ఏపీఎం కిషోర్ బాబు, గ్రామ పంచాయతీలు, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా శాఖలకు చెందిన అధికారులు, ఉపాధ్యాయులు ముందుగా అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలువేసి, మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. ఈ క్రమంలో వీఆర్ పురంలోని అబ్దుల్‌కలాం ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో ఇందిరా సెంటర్‌లో దేశభక్తి గీతాలతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

దేవీపట్నం, జనవరి 26: మండలంలో ఇందుకూరుపేట, ఇందుకూరు శరభవరం, దేవారం, డీఎస్‌పాలెం, చొప్పకుండ తదితర గ్రామాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను అధికారులు నిర్వహించారు. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచారు.

రెపరెపలాడిన జాతీయజెండా

రాజవొమ్మంగి జనవరి 26: శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రుల్లో అధికారులు, ఉపాధ్యాయులు, వైద్యులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఉత్తమ ప్రతిభకు ప్రశంస



డీటీకి ప్రశంసాపత్రం

రాజవొమ్మంగి జనవరి26: విధి నిర్వహణలో అంకితభావం కనబరిచి విశిష్ట సేవ చేసినందుకు రాజవొమ్మంగి డిప్యూటీ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే తహశీల్దార్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ త్రినాథ్ కూడా ప్రశంసాపత్రం తీసుకున్నారు.

అడ్డతీగలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

అడ్డతీగల, జనవరి 26 : గణతంత్ర వేడుకలను అడ్డతీగల మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు పాఠశాలతోపాటు స్వచ్ఛంద సంస్థల్లో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు దంగేటి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిషత్ కార్యలయ ఆవరణలో ఎంపీడీవో బాపన్నదొర, పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు జెండాను ఆవిష్కరించారు.

వైద్యాధికారిపై గిరిజనేతరుల దాడి

రంపచోడవరం, జనవరి 26: వైద్యాధికారిపై గిరిజనేతరులు దాడి చేసిన సంఘటన రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. కె.సుధాకర్ గత రెండు సంవత్సరాల నుంచి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం కొంతమంది గిరిజనేతరులు సుధాకర్ వద్దకు వచ్చి రోగులను సరిగ్గా చూడడం లేదని, మేము తలచుకుంటే ఎక్కడికైనా బదిలీ చేస్తామని బెదిరించారన్నారు. తనపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆటోడ్రైవర్ల ర్యాలీ

అడ్డతీగల, జనవరి26: మండల కేంద్రమైన అడ్డతీగల శ్రీలక్ష్మీ గణపతి మోటార్ యూనియన్, శ్రీలక్ష్మీ సాయిదుర్గా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని చేస్తున్న ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని నిరసిస్తూ శుక్రవారం బంద్ నిర్వహించారు. సీతపల్లి సెంటర్‌లో ఆటోలు నిలుపుదలచేసి రాస్తారోకో నిర్వహించారు. ఆటో కార్మికుల పొట్టకొట్టవద్దని నినాదాలు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండలంలోని 200మంది ఆటోడ్రైవర్లు తమ వాహనాలతో పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలి

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 26: అంగన్వాడీ సమ్మెలో సేవలందించిన ఉద్యోగులకు నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని ఏపి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీకాంత్ రాజు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంగన్వాడీ సిబ్బంది సమ్మెచేసిన 42 రోజులు ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని రకాల సేవలు అందించిన ఐసీడీఎస్ ఉద్యోగులందరికి ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎం.నాగమణి, కె.లక్ష్మీనారాయణ, కె.తేజ్ , ఎస్.నాగేంద్ర, అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగురవేస్తున్న నన్నయ వీసీ పద్మరాజు, కమిషనర్ దినేష్ కుమార్



అనపర్తి ఏరియా ఆసుపత్రిలో వైద్యులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి



వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన తపాలాశాఖ

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రాజమహేంద్రవరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి)/రాజమహేంద్రవరం, సిటీ/రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారు భరత జాతికి చేసిన మేలును ప్రజలు శ్లాఘించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని కమిషనర్ దినేష్ కుమార్, రాజమండ్రి తపాలా డివిజన్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ పి.కోమల్ కుమార్, జిల్లా పోలీస్ ఫిర్యాదుల అథారిటీ చైర్మన్ ఆర్‌వి విశ్వనాథ్ వైటీసీలో, రాజమహేంద్రవరం కృష్ణానగర్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. రాజమహేంద్రవరం ఐఎల్‌టీడీ సెంటర్‌లో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ్ కుమార్ పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ(పరిపాలన) రాజశేఖర్‌రాజు, జిల్లా అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ కార్యాలయంలో చీఫ్ ఫైర్ అధికారి మార్టిన్ లూథర్ కింగ్, రాజమండ్రి రైల్వే స్టేషనులో స్టేషను మేనేజరు రంగనాథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాజ్యాంగం విశిష్టత ను తెలియజేశారు. శ్రీగౌతమిలో కరస్పాండెంట్ సుంకర రవికు మార్ ఆధ్వ ర్యంలో జరిగిన గణతంత్ర వేడుకలకు నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.యం.గోపాలకృష్ణ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.పి.రాఘవకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కందుకూరి వీరేశలింగం పంతులు, రాజ్యలక్ష్మీ దంపతులకు నివాళులర్పించారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ ఎం లక్ష్మీసూర్యప్రభ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలువురు ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామచంద్రరావు జాతీయ జెండాను ఎగురవేశారు. రాజమహేంద్రి మహిళా కళాశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో కళాశాల చైర్మన్ డాక్టర్ కర్రి రామారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టీకే విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ సత్యసౌందర్య విద్యార్థులు పాల్గొన్నారు.

యువత దేశభక్తిని అలవర్చుకోవాలి: నన్నయ వీసీ

దివాన్‌చెరువు: యువత దేశభక్తిని అలవర్చుకోవడంతో పాటు దేశసేవ చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో భారత గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వీసీ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన విధులను త్రికరణ శుద్ధిగా నిర్వహించడమే దేశభక్తి, దేశసేవ అని అన్నారు. విద్యార్థుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. లెఫ్టినెంట్ కల్నల్ బి.సత్యనారాయణ భారత త్రివిధ దళాలు అందించే సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

● సంపత్‌నగరంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాఠశాల చైర్మన్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి జాతీయపతాకంను ఆవిష్కరించారు. ఔపాఠశాల డైరెక్టర్ టి.స్వరూపరెడ్డి, ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంరూరల్: రూరల్ మండల పరిధిలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్‌భరత్ జెండా ఆవిష్కరించారు. ముందుగా గాంధీజీ, డా. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసులు గౌరవ వందనం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో నరసింహులు, జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు, సీపీఓ అప్పలకొండ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు విద్యాసంస్థలు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం స్వీకరించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంవద్ద ఎంపీడీవో ఎం.సుబ్రహ్మణ్యం జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ ఏంజిల్, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో టి.నాగమణి, పోలీస్ స్టేషన్‌వద్ద సీఐ పి.కాశీవిశ్వనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ కల్లెం ఉపేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గైట్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.డి.దనరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ కళాశాలలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కానవరంలోని గాయత్రి విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ ఎన్వీవీ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దివ్య విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



కడియం మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ ప్రసాద్, ఎంపీడీవో రత్నకుమారి, కార్యాలయ అధికారులు.



దివాన్‌చెరువు బీజాపురి టౌన్‌షిప్ జెండావందనంలో పాల్గొన్న సభ్యులు

దివాన్‌చెరువు: దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)అఖిల భారతధర్మ జాగరణ ప్రాంత ప్రముఖ్ జి.శ్యామ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సమరత సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు విష్ణు, డైరెక్టర్ సీహెచ్ విజయప్రకాష్, ఎన్‌సిసి ఇతర విద్యార్థులు ప్రదర్శించిన కవాతులు, దేశభక్తి గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

● దివాన్‌చెరువులోని బీజాపురి టౌన్‌షిప్ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆల యం చెంతన ఉన్న పార్కులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టౌన్‌షిప్ సభ్యులు పాల్గొన్నారు.

కడియం: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్, ఎంపీడీవో కె రత్నకుమారి, ఎంఈవో వి.లజపతిరాయ్, మండల పరిషత్ కార్యాలయ ఏఓ కె.చంద్రరావు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కడియం ఉన్నతపాఠశాలలో జరిగిన వేడుకల్లో హెచ్‌ఎం టీ సత్యనారాయణ, స్టాఫ్ కార్యదర్శి గొలపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు ఎం సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ బి తులసీధర్, ఎస్సైలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ రాజశేఖర్‌రాజు



ప్రసంతా పత్రం అందుకుంటున్న విద్యుత్ శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరం కల్చరల్: సీనియర్ సిటిజన్స్ ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఆర్యాపురం డా.ఏబీ నాగేశ్వరావు పార్కులో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షుడు మురపాక వీర్రాజు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాసాని శంకరరావు, జామిశెట్టి అప్పాజీ, సింహా పెద్ద అప్పారావు, ఎం.పార్వతి, అనంతలక్ష్మి, నాగమణి, మారిశెట్టి సత్యనారాయణ, ముప్పన వీరభద్రరావు, కస్తూరి రామ కృష్ణ, మహంతి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: గోకవరం పంచాయతీ కార్యాలయంవద్ద సర్పంచ్ కొమరం శ్రావణి, పోలీస్ స్టేషన్‌వద్ద ఎస్సై నాగరాజు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు శ్రీనువాస్, విద్యుత్‌శాఖ కార్యాలయంవద్ద ఏఈ మోహన్, వీటితోబాటు పలు ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎంగురవేసారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు పులపర్తి బుజ్జి, బీజేపీ నాయకులు సత్తి వెంకటరెడ్డి, ఇనగోటి బాపన్నదొర, బత్తుల వెంకన్నబాబు, పిల్లా సత్యనారాయణ, పంచాయతీకార్యదర్శి టి.శ్రీనివాసరావు, అబ్రహం పాల్గొన్నారు.

'రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి'

అనపర్తి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువ లను కాపాడుకునే విధంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనపర్తిలోని ఏరియా ఆసుపత్రి వద్ద, పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు సూపరిండెంట్ డాక్టర్ తాడి రామగురెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందించారు. ఎంపీడీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామారావు, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ శివగణేష్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విదంగా జీబీఆర్ విద్యా సంస్థలలో కళాశాలల గవర్నింగ్ సభ్యుడు గొలుగూరి రామారెడ్డి, పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, జెడ్‌పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, సర్పంచ్ వారా కుమారి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ: మండలంలోని 22 గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీడీవో నరేష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పాపారావు, నర్సాపురం పాఠశాలవద్ద హెచ్ సోమాలమ్మ, గాదరాడ పాఠశాల వద్ద హెచ్‌ఎం ప్రసాద్‌బాబులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ఉత్తమ ఉద్యోగికి పురస్కారం

రాజానగరం, జనవరి 26 : విధి నిర్వహణలో ఉత్తమసేవలకుగానూ రాజానగరం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ వైఎస్ సుబ్రహ్మణ్యం ఉత్తమ ఉగ్యోగి పురస్కారం లభించింది. 75 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం రాజమహేంద్రవరంలోని సర్కిల్ ఆఫీస్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ టీవీఎస్ఎన్ మూర్తి చేతులమీదుగా సుబ్రహ్మణ్యం ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

29న చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం

● ఎమ్మెల్యే గోరంట్ల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, జనవరి 26: ఈనెల 29 రూరల్ నియోజకవర్గంలో జరిగే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రా.. కదలిరా.. బహిరంగసభను విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పిలుపునిచ్చారు. కడియంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ కార్యాలయంవద్ద మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్(నాని) ఆధ్వర్యంలో క్లస్టర్ 9, 10, 11 ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం, భవిష్యత్తుకు గ్యారంటీ, ఓటర్ వెరిఫికేషన్, కుటుంబ సాధికార సారధులకు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జి శిక్షణఇచ్చే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేసిందని, బూత్ ఇన్‌చార్జిలు ఓటరులిస్టు తీసుకుని వారి ఇంటింటికి వెళ్లి ఓటర్లును పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెలుగుబంటి ప్రసాద్, మార్గాని సత్యనారాయణ, అన్నందేవుల చంటి, మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి నాని, క్లస్టర్ ఇన్‌చార్జిలు ప్రత్తిపాటి రామారావుచౌదరి, బోడపాటి గోపి, టీసీసెల్ పితాని శివరామకృష్ణ, మత్యేటి ప్రసాద్, జల్లి కృపారావు, వరగోగుల వెంకటేశ్వరరావు, బొర్సు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయాలి

● సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు ఆర్‌ఎస్ , ఆదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 26: రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామంలో ఈ నెల 29న టీడీపీ అధినేత నారా చంద్రబాబు రా కదలి రా సభ బహిరంగ సభను విజయంతం చేయాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆదిరెడ్డి అప్పారావు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. బహిరంగ సభకు వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు.తొలుత పార్టీ కార్యలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని రెడ్డి సుబ్రహ్మణ్యం ఎగురవేశారు. రా కదలిరా సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, నాయకులు రెడ్డిరాజు, దొండపాటి సత్యంబాబు, మజ్జి రాంబాబు, రెడ్డి మణి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పంపిణీ

బిక్కవోలు, జనవరి 26: మండలంలోని ఊలపల్లి, బిక్కవోలు, పందలపాక, తొస్సిపూడి గ్రామాల్లోని డ్వాక్రా మహిళలకు నాల్గవ విడత రుణమాఫీ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, జెడ్‌పీటీసీ రొంగల పద్మావతి, మండల కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డిద, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించిన భువనేశ్వరి



బిక్కవోలు, జనవరి 26: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బిక్కవోలు వచ్చిన సందర్భంగా శుక్రవారం ఆమె గ్రామంలోని ప్రాచీన శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరున్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు కొడమంచిలి సత్యనారాయణశర్మ, సన్నిధిరాజు సుబ్రహ్మణ్యశర్మలు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ విశిష్టత వివరించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతులు, దేశం నేతలు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి మనోజ్, పల్లి వాసు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, గొర్రెల త్రిమూర్తులు, చాగంటి సాయిబాబారెడ్డి పాల్గొన్నారు.

భువనేశ్వరికి ఖురాన్ అందజేత



చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి ఖురాన్ అందజేస్తున్న రాష్ట్ర మైనారిటీ నాయకుడు దరియాసాహేబ్

అనపర్తి, జనవరి 26 : నిజం గెలవాలి పేరుతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడి సతీమణి భువనేశ్వరి అనపర్తి నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా శుక్రవారం అనపర్తికి చెందిన రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు షేక్ దరియా సాహెబ్ కలిసి ఖురాన్ గ్రంధాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ అనూరాధ తదితరులున్నారు.

టీడీపీలో చేరిన గోపాలకృష్ణారెడ్డి

అనపర్తి, జనవరి 26 : అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, దేవస్థానం చైర్మన్ నల్లమిల్లి గోపీకృష్ణారెడ్డి శుక్రవారం బిక్కవోలులో జరిగిన నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు గోపాలకృష్ణారెడ్డికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న పోరాటానికి ఆకర్షితుడనై పార్టీలో చేరానని అన్నారు. టీడీపీ నాయకులు మోకా ఆనందసాగర్, పెంకే శ్రీనివాస్, కాకినాడ బాబూరావు, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, కర్రి వెంకటరా మారెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఆళ్ళ గోవిందు, జుత్తుగ కృష్ణ, తమలంపూడి సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పారిపోయేందుకు జగన్ సిద్ధంగా ఉన్నాడు'

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 26: ప్రజల తిరుగుబాటు తప్పదని గ్రహించిన సీఎం జగన్ పారిపోయేందుకు సిద్ధంగా ఉన్నాడని అందుకే హ్యాపీగా దిగిపోతామని అంటున్నాడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 10వ డివిజన్‌లో వాసిరెడ్డి బాబి ఆధ్వర్యంలో చొప్పెళ్ళ వీరభద్రరావు , మొహమ్మద్ ఖాన్ భాయ్ పర్యవేక్షణలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, పార్లమెంట్ కమిటి ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబులతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

ఆడుదాం ఆంధ్రా క్రికెట్ విజేత సింహచల్ నగర్ జట్టు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 26: ఆడుదాం ఆంధ్రా క్రికెట్ ఫైనల్స్‌లో సింహచల్ నగర్ జట్టు విజేతగా నిలిచింది. మునిసిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఫైనల్స్‌లో సిద్ధార్థనగర్-సింహచల్ నగర్ జట్లు తలపడగా సింహచల్ నగర్ జట్టు విజేతగా నిలిచింది. సింహచల్ నగర్ జట్టు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికవడం ఆనందంగా ఉందని కొండబాబు అన్నారు. జట్టు కెప్టెన్ దేగల వీర తేజను అభినందించారు.

ఐక్యమత్యంతో ముందుకు వెళదాం

● జనసేన ఇన్‌చార్జ్ బత్తుల బలరామకృష్ణ



మాట్లాడుతున్న బత్తుల దంపతులు

కోరుకొండ, జనవరి 26: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీ ఐక్యమత్యంతో పనిచేస్తామని వైసీపీని చిత్తుగా ఓడించి 50వేల ఓట్ల మెజార్టీతో జనసేనను గెలిపించుకుంటామని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో రాజానగరం నియోజకవర్గాన్ని పవన్‌కల్యాణ్‌కు బహుమతిగా అందిస్తామని జనసేన ఇన్‌చార్జ్ బత్తుల బలరామకృష్ణ, ఆ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల వెంకటేష్ దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజానగరం, రాజోలు నియోజకవర్గాల నుంచి జనసేన పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని ప్రకటించడంతో కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులు, వీరమహిళలతో కిక్కిరిసిపోయింది. బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా రాజానగరం నియోజకవర్గంలో 38వేల సభ్యత్వాలనుచేసి పవన్‌కు అందించామన్నారు. గత రెండు సంవత్సరాలుగా తాను, తనభార్య వెంకటలక్ష్మి, కుమార్తె ప్రత్యూష, అల్లుడు పవన్‌కుమార్, మరో కుమార్తె వందనాంబిక, ఇతర జనసైనికులు, వీర మహిళలు పడ్డ కష్టాన్ని అధినేత పవన్‌కల్యాణ్ గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

● బూరుగుపూడి బహిరంగ సభ వాయిదా

ఈనెల 28వ తేదీ ఆదివారం మధ్యాహ్నం బూరుగుపూడిలో 25వేల మంది జనసైనికులు, వీర మహిళలతో నిర్వహించి తలపెట్టిన జనసేన బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ఆ పార్టీ ఇన్‌చార్జ్ బత్తుల ప్రకటించారు.

సమస్యలు పరిష్కరించాలంటూ సెర్ప్ ఉద్యోగుల ఆందోళన




రాజమహేంద్రవరంరూరల్, జనవరి 26: సమస్యలు పరిష్క రించాలని సెర్ప్ ఉద్యోగులు ఆందోళన బాటపట్టారు. రాష్ట్ర వ్యాప్తం గా గత 23 ఏళ్లుగా పనిచేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. గత మూడేళ్లగా తమ సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

సమ్మెలో నెల జీతం బోనస్‌గా ఇవ్వాలి

రాజమహేంద్రవరం కల్చరల్, జనవరి 26 : అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె చేసిన 42రోజుల పాటు అన్ని రకాల సేవలు అందించిన రాష్ట్ర మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ ఉద్యో గులందరికీ ఒకనెల జీతం బోనస్‌గా ఇవ్వాలని ఏపీ విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఎంప్లాయీస్ అసో సియేషన్ అధ్యక్షుడు డి.శ్రీకాంత్‌రాజు కోరారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గత రెండేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీస్ పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో ఎం.నాగమణి, కె.లక్ష్మీనారాయణ, ఎస్‌నాగేంద్ర, అంబేడ్కర్ హాజరయ్యారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

శనివారం 27 జనవరి 2024 | 5



తిమ్మరాజుపాలెంలో వెంకటలక్ష్మి కుటుంబీకులను ఓదారుస్తున్న భువనేశ్వరి

మీ కోసమే వచ్చా.. బాధలు తీరుస్తా..

అధైర్యపడకండి.. అండగా ఉంటాం

బిక్కవోలు/నిడదవోలు/సీతానగరం, జనవరి 26 : మనదంతా ఒకటే కుటుంబం.. మీకు ఎప్పుడు ఏ కష్ట మొచ్చినా చంద్రబాబు చలించిపోయేవారు.. తక్షణం ఆదుకునే వరకు ఆరాటపడేవారు.. అటువంటి చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెడితే మాతో సమంగా మీరంతా ఎంతో చలించిపోయారు.చంద్రబాబు పడే కష్టం, బాధలు చూసి ఆయన్ని అభిమానించి ఆరాధించే మన కుటుంబంలో ఎన్నో గుండెలు కొట్టుకోవడం ఆగిపోయాయి..అని ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ఆ గుండెల బాధను మీతో మాట్లాడి తీర్చాలని వచ్చా అన్నారు. బిక్కవోలు,సీతానగరం మండలం కాటవరం, నిడదవోలు మం డలం కలవచర్ల, పందలపర్రు, తిమ్మరాజుపాలెం గ్రామాల్లో శుక్రవారం నిజం గెలవాలి యాత్ర నిర్వహించారు.ఉదయం బిక్కవోలులో ఒక కుటుంబాన్ని పరామర్శించి అనంతరం నిడదవోలుకు వెళ్లారు.బాధిత కుటుంబీకులను పరామర్శించారు. . ధైర్యంగా ఉండండి అంటూ భరోసా ఇచ్చారు.ఒక్కో కుటుంబా నికి రూ. 3 లక్షల చొప్పున చెక్కు అందజేశారు. అనంతరం కాటవరం వెళ్లారు. అడుగడుగునా కార్యకర్తలు, నేతలు స్వాగతం పలికారు. పలు గ్రామాల్లో భారీ ఫ్లెక్స్ లు, టీడీపీ జెండాలతో పసుపుమయం చేశారు. పలువురు మహిళలు ఆమెను కలవగా వారిని ఆమె ఆప్యాయంగా పలకరించారు.ఆమె వెంట టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మె ల్యే బూరుగుపల్లి శేషారావు తదితరులు ఉన్నారు.

- 3 నియోజకవర్గాల్లో పర్యటన
- ఐదు కుటుంబాలకు పరామర్శ
- ధైర్యం చెప్పిన భువనమ్మ
- రూ.3 లక్షల చొప్పున చెక్‌లు
- వెంట నడిచిన నాయకులు
- ముగిసిన పర్యటన
- హైదరాబాద్‌కు పయనం



బిక్కవోలులో.. ఓదార్పు

బిక్కవోలు, జనవరి 26: టీడీపీ కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చినా పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని నారా భువనేశ్వరి తెలిపారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బిక్కవోలు గ్రామంలోని రొక్కల రాణి కుటుంబీకులను పరామర్శించారు.రాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబీకులకు రూ.3 లక్షల చెక్కును అందజేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టులకు నిరసనగా దళిత నేతలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న పెదపూడి మండలం రాజుపాలెంకు చెందిన కందుకూరి పెదసత్తియ్య అస్వస్థతకు గురవ్వడంతో అతనికి భువనేశ్వరి రూ.20 వేలు సాయం అందించారు.

తిమ్మరాజుపాలెంలో..

నిడదవోలు : చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన కుసుమే వెంకటలక్ష్మి గుండెపోటుతో మృతి చెందింది. ఈ మేరకు ఆమె కుటుంబీకులను భువనేశ్వరి పరామర్శించి కుసుమే వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యురాలిని కోల్పోవడం బాధాకరమన్నారు.

అభయమిచ్చి..అండగా నిలిచి

నిడదవోలు : టీడీపీ అంటే నిడదవోలు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన మన్నెం శ్రీనివాసరావుకు ప్రాణం.. ఎక్కడ టీడీపీ కార్యక్రమం జరిగినా...భుజాన టీడీపీ జెండా మోస్తూ అందరికంటే ముందు ఉండేవాడు..చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై అకస్మాత్తుగా గుండె ఆగి మరణించాడు. శుక్రవారం నారా భువనేశ్వరి, శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.



కాటవరం వెళ్లి.. కన్నీళ్లు తుడిచి

సీతానగరం : చంద్రబాబు అరెస్టుతో మృతి చెందిన కాటవరం గ్రామానికి చెందిన దాసరి హరిప్రసాద్ కుటుంబీకులను శుక్రవారం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. ముందుగా మృతుడి సోదరులు దాసరి అప్పారావు, దాసరి శ్రీనివాసరావులను ఓదార్చారు.అనంతరం రూ.3 లక్షల చెక్కు అందించారు. ఆమె వెంట ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి జవ హర్,రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బీవీఆర్‌చౌదరి ఉన్నారు.





మీకు నేనున్నా.. కంగారొద్దు

నిడదవోలు : టీడీపీ సీనియర్ నాయకుడిగా మాజీ సర్పంచ్‌గా ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్‌గా బోగిరెడ్డి సత్యనారాయణ(బూరయ్య) సేవలు చిరస్మరణీయమని నారా భువనేశ్వరి అన్నారు. నిడదవోలు మండలం పందలపర్రులో బూరయ్య కుటుంబీకులను ఆమె పరామర్శించి ఓదార్చారు. మీరంతా ధైర్యంగా ఉండి నిజం గెలిపించాలన్నారు. మనం అంతా కష్టసుఖాల్లో కలిసే ఉంటాం.. కలిసే ప్రయాణం చేస్తాం.. అంటూ బూరయ్య భార్యను ఓదార్చారు. ఆమె వెంట పందలపర్రు గ్రామ టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు ఉన్నారు.

భువనేశ్వరికి ఘన వీడ్కోలు



కోరుకొండ : జిల్లాలో "నిజం గెలవాలి" యాత్ర ముగించుకుని శుక్రవారం హైదరాబాద్ బయలుదేరిన నారా భువనేశ్వరికి మధురపూడి విమానాశ్రయం వద్ద పలువురు టీడీపీ నాయకులు వీడ్కోలు పలికారు.రాజానగరం టీడీపీ ఇన్‌చార్జ్ బీవీఆర్ చౌదరి, ఎమ్మెల్యేలు చినరాజప్ప, గోరంట్ల, మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బూరుగుపల్లి శేషారావు, మందలపు రవి, చిట్టూరి రంగారావు, పోలిన కృష్ణ, తదితరులు ఉన్నారు.

చిక్కని పులి

- అధికారుల అన్వేషణ
- పాదముద్రల సేకరణ
- నల్లజర్లలో బిక్కుబిక్కు
- వణుకుతున్న గ్రామస్తులు
- భయపడవద్దన్న అధికారులు

7

15 ఆసుపత్రులకు ప్రభుత్వం నోటీసులు

రాజమహేంద్రవరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు గురువారం నుంచి సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే.జిల్లాలో కోట్లాది రూపాయలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సుమారు 4 నెలల నుంచి బిల్లులు ఇవ్వడం లేదని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. సేవలు నిలిపివేయడంతో జిల్లాలో సుమారు 15 ఆసుపత్రులకు ప్రభుత్వం నోటీ సులు ఇచ్చినట్టు సమాచారం.ఒప్పందంలో బిల్లులు సకాలంలో ఇస్తామని తెలిపా రని, ఇవాళ బిల్లులు ఇవ్వకుండా వైద్యం చేస్తూ ఆసుపత్రులను ఎలా నిర్వహించగలమని ఆసుపత్రి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి ఆరోగ్యశ్రీ అధికారులు మాత్రం సమస్య పరి ష్కారం అవుతుందని, ఇప్పటికే కొంత మేర బిల్లులు విడుదలయ్యాయని చెబుతున్నారు .ప్రభుత్వం డీఎంహెచ్‌వో ద్వారా ఆసుపత్రు లపై ఒత్తిడి చేసే పనిలో నిమగ్న మైనట్టు సమాచారం.దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆపరేషన్లు వాయిదా పడుతున్నట్టు సమాచారం.



బెలూన్లు గాలిలోకి ఎగురవేస్తున్న కలెక్టర్, ఎస్పీ రాజా, షర్మిలారెడ్డి



విద్యార్థినుల నృత్య ప్రదర్శన



రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో జరిగిన వేడుకలో జెండా వందనం చేస్తున్న మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీశ్

సమన్వయంతో ముందడుగేద్దాం!

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



కొవ్వూరు హోలీ ఏంజెల్స్ స్కూల్‌లో జెండా వందనం చేస్తున్న చిన్నారులు



దివాన్‌చెరువులో విద్యార్థినుల జెండా పండుగ



వ్యవసాయ శకటం

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 26 : జిల్లాను ప్రగతిపథంలో ముందుకు నడిపించడానికి మనందరం సమన్వయంతో పనిచేస్తూ అడుగులు వేద్దామని కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ జిల్లా ప్రగతిపై నివేదికను ఇస్తూ .. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందజేయడంలో జిల్లా యంత్రాంగం సమష్టికృషితో ముందుకుసాగుతున్నదఅన్నారు. ఈ దిశగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, న్యాయాధికారులు, శాంతిభద్రతలను పరిరక్షిస్తున్న పోలీస్‌యంత్రాంగం, అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు, స్వచ్ఛందసంస్థల కృషి అభినందనీయమన్నారు. వ్యవసాయ, అనుబంధరంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంస్కరణలు దేశానికే ఆదర్శమని, వైఎస్‌ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకూ లక్షా 41 వేల మంది రైతు కుటుంబాలకు రూ.190 కోట్ల 36 లక్షలు సహాయాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. స్పందన, జేకేసీ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకూ 13,718 అర్జీలు అందగా 12 వేల 106 అర్జీలను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలో బంగారు కొండ పథకం కింద జిల్లాలో తొలిదశలో పోషకాహార లోపంతో బాధపడుతున్న 1283 మంది పిల్లలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో 478 మందిని సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. రుడా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ పరిధిలో తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాలకు చెందిన 26 మండలాలు, 392 గ్రామాలు, 4 పట్టణ ప్రాంతాల పరిధిలోని 3156 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద జిల్లాలో లక్షా 81 వేల 933 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. రాబోయే స్వార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ముందుగా పెరేడ్ కమాండర్ రిజర్వ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్, సివిల్‌మెన్, ట్రాఫిక్ కంటింజెంట్, ఎస్‌టీఎఫ్ కంటింజెంట్, విమెన్ కంటింజెంట్, హోంగార్డ్స్ దళాలు కలెక్టర్‌కు గౌరవ వందనాన్ని సమర్పించారు. ప్రభుత్వ ప్రగతి శకటాల ప్రదర్శనలో వ్యవసాయశాఖ ప్రథమ బహుమతి సాధించగా, పంచాయతీరాజ్, హౌసింగ్‌శాఖ శకటాలు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. వేడుకల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలతో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, అభినయం ఆలోచింపజేశాయి. శ్రీ గౌతమి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ' అంతా కలసి మనం ఒకటే ' నృత్యగేయ ప్రదర్శనకు మొదటి బహుమతి లభించింది. బొమ్మూరు గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, ఫ్యూచర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థుల 'ఉదయించిన విప్లవ జ్యోతి ' నృత్య ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించింది. లాలాచెరువు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శన, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ట్రిప్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రదర్శన, షిర్డీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రిపబ్లిక్ డే కార్యక్రమానికి కామెంటేటర్లుగా లెక్చరర్ ఎం.శ్రీహరి, టీచర్ రమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జిల్లా ఎస్పీ పి.జగదీశ్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, ఎంపీ భరత్‌రామ్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఎమ్మెల్యే రాజా, జేసీ ఎన్.తేజ్‌భరత్, కమిషనర్ కె.దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, పోలవరం సహాయ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, సహాయ కలెక్టర్ యశ్వంత్ కుమార్, డీఆర్‌వో జి.నరసింహులు, ఆర్డీవో ఏ.చైత్రవర్షిణి, అదనపు ఎస్పీ రాజశేఖర్, పలువురు న్యాయవాదులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

43 మంది జిల్లా స్థాయి అధికారులకు అవార్డులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం 43 మంది జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్ మాధవీలత చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. కె.దినేష్‌కుమార్ (కమిషనర్), ఎస్.తేజ్‌భరత్ (జాయింట్ కలెక్టర్), జి.నరసింహులు (డీఆర్‌వో), ఏ.చైత్రవర్షిణి (ఆర్డీవో), ఎస్.సరళవందనం (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), ఎం.వెంకట సుధాకర్, (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), ఏబీవీఎస్‌వీ శ్రీనివాస్ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, గెయిల్), వి.స్వామి నాయుడు (ఆర్‌డీ, ఏపీ టూరిజం), ఆర్.కృష్ణనాయక్ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కేఆర్‌ఆర్‌సీ), జె.సత్యనారాయణ (డీపీ వో), ఎస్.మాధవరావు (జిల్లా వ్యవసాయాధికారి), వి.కృష్ణారావు (జిల్లా ఫిషరీష్ అధికారి), కేఎన్ జ్యోతి (జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్), కె.విజయకుమారి (ఐసీడీఎస్), జి.శ్రీనివాసరావు (ఎస్‌ఈ), ఎస్‌బీవీ రెడ్డి (ఆర్‌అండ్‌బీ), ఏబీవీ ప్రసాద్ (పీఆర్),డి.బాల శంకర్రావు (ఆర్‌డబ్ల్యుఎస్), జి.పరశురాం (హౌసింగ్), టీవీఎస్ఎన్ మూర్తి (ఎస్‌ఈ, ఏపీఈపీడీసీఎల్), కె.వెంకటేశ్వరరావు (డీఎంహెచ్‌వో), డాక్టర్ ఎం.సనత్ కుమారి (డీసీహెచ్‌ఎస్), డాక్టర్ పి.ప్రియాంక (ఆరోగ్యశ్రీ), డాక్టర్ ఎన్.వసుంధర (జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణాధికారిణి), ఎస్.అబ్రహాం (డీఈవో), కేఎస్ఎంవీ కృష్ణారావు (డీటీవో), పి.విజయభాస్కర్ (జిల్లా సివిల్‌సప్లయిస్ మేనేజర్), డీఎంఎం శేషగిరి (జిల్లా స్పోర్ట్స్), పి.వీణాదేవి (డీఎల్‌డీవో), వి.శాంత మణి (డీఎల్‌డీవో, కొవ్వూరు), ఎస్.రాహుల్ (సెంట్రల్ జైలు సూపరింటెండెంట్), సీహెచ్ మార్టిన్ లూథర్ (జిల్లా ఫైర్ ఆఫీసర్), ఐ.కాశయ్య (డీపీఆర్‌వో), డీవీ ప్రసాద్ (జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్), ఎం.సుబ్రహ్మణ్యం (జిల్లా మీన్స్ అండ్ జువాలజీ అధికారి), ఎల్.అప్పలకొండ (జేడీ, జిల్లా ఎకనమిక్స్ అండ్ స్టాటస్టిక్స్ అధికారి), బి.బాలస్వామి (వీసీ, రుడా), ఎన్.సత్యనారాయణ (జిల్లా ట్రెజరీ అండ్ అక్కౌంట్స్), వై.శ్రీలత (జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్), వై.ఉమామహేశ్వరరావు (జిల్లా కోపరేటివ్), ఎం.జోస్లియా (జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్), కె.ఆనందరావు (జిల్లా రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్), ఎం.లక్ష్మీ సూర్యప్రభ (సూపరింటెండెంట్, జీజీహెచ్ రాజమహేంద్రవరం) అవార్డులు అందుకున్నారు.





వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీశ్, జేసీ తేజ్‌భరత్, కమిషనర్ దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్లు తదితరులు

గణతంత్ర వేడుకలకు హాజరైన మంత్రి వేణుతో కలెక్టర్ కె.మాధవీలత ఆమె తల్లిదండ్రులు కృష్ణారెడ్డి, రామలక్ష్మీ, కుమార్తె హర్షిత.



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కమిషనర్ దినేష్‌కుమార్ చిత్రంలో ఎస్పీ, జేసీ





ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

'రా.. కదలి రా.. సభ విజయవంతం చేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చందర్‌శేషు

దేవరపల్లి, జనవరి 26: టీడీపీ, జనసేన కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం ఖాయమని రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చందరశేషు అన్నారు. దేవరపల్లిలో టీడీపీ మండల పార్టీ కార్యాల యంలో శుక్రవారం సాయంత్రం మండల టీడీపీ అధ్యక్షుడు ఆంద్రూ అనిల్ అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్‌చందరశేషు మాట్లాడుతూ రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థాయి లో రా.. కదల రా.. సభను ఈనెల 29న రాజమండ్రిరూరల్‌లో జరిగే చంద్రబాబు సదస్సుకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. గతంలో రాజమండ్రిలో జరిగిన మహానాడుకు దీటుగా ఈ సభను కూడా విజయవంతం చేయాల న్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆంద్రూ అనీల్, టీడీపీ నేతలు గన్నమని హరికృష్ణ, పెనుమత్స సుబ్బరాజు, బొల్లిన భాస్కర్, నాగ రాజు, కంటిపూడి సుబ్బారావు, కొరారు ధ్రువకాంత్, ఉప్పులూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


నిడదవోలులో నారా భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన యండపల్లి దొరయ్య

భువనేశ్వరిని కలిసిన టీడీపీ, జనసేన నాయకులు


భువనేశ్వరిని కలిసిన టీవీఆర్

చాగల్లు/నిడదవోలు/పెరవలి, జనవరి 26: గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు సతీమతి భువనేశ్వరి మార్గ మధ్యలో మండలలోని బ్రాహ్మణగూడెంలో కొద్దిసేపు సేదతీరారు. టీడీపీ, జనసేన నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, సహా పలువురు ప్రముఖులు కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం టీడీపీ నిబద్ధతకు భువనేశ్వరి పర్యటన నిదర్శనం అని సంతోషం వ్యక్తం చేసారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని నిడదవోలులో శుక్రవారం యండపల్లి దొరయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెతో పలు విషయాలు మాట్లాడారు.నిడదవోలు నియోజకవర్గ టీడీపీ నాయకుడు కుందుల వీర వెంకట సత్యనారాయణ బలభద్రపురం ఎస్ఎస్‌కే ఫంక్షన్ హాలు క్యాంప్ సైట్ వద్ద నారా భువనేశ్వరిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.


పీడీఎస్‌యూ క్యాలెండర్ ఆవిష్కరణ

కొవ్వూరు, జనవరి 26 : సమసమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి ఎస్.వీ. మహర్షి అన్నారు. కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ క్యాలెండర్‌ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ జి.సతీష్ ఆవిష్కరించారు. మహర్షి మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం జాతీయోద్యమంలో పాల్గొన్న మహనీయులను స్మరించుకుంటూ క్యాలెండర్ విడుదల చేశామన్నారు. పీడీఎస్‌యూ విద్యార్థులు జార్జి, జంపాల, భగత్‌సింగ్ వారసులన్నారు. కార్యక్రమంలో జి. మహేంద్ర, ఎస్. గణేష్, సునీల్ పాల్గొన్నారు.


గోపాలపురం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

సమస్యలతో స్వాగతం పలకొద్దు : మంత్రి వనిత

గోపాలపురం, జనవరి 26: సమస్యలతో స్వాగతం పలకొద్దని గోపాలపురం మండల నాయకులు, కార్యకర్తలకు పరిచయవేదికపై మంత్రి తానేటి వనిత హితవు పలికారు. గోపాలపురం నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు స్వీకరించి గోపాలపురంలోని కేవీరెడ్డి ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన కార్యకర్తల పరిచయవేదిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌ఛార్జ్ హోదాలో మండల కేంద్రానికి మొదటిసారిగా విచ్చేసిన తానేటి వనితకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గోపాలపురం నియోజకవర్గంలో తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు తనకంతా తెలుసని తనకు ఉన్న చొరవ, పరిచయాలతో నెమ్మదిగా పరిస్థితులు చక్కబెడతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు, రాష్ట్ర అతిరాస కార్పోరేషన్ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముళ్ళంగి శ్యామ్‌సుందర‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఎండపల్లి కవిత, సర్పంచ్ ఎండపల్లి శేఖర్‌బాబు, ఆచంట అనసూయ, మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చాగల్లులో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

చాగల్లు, జనవరి 26 : కేంద్రంలోని బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్‌లు ఐక్యవేదిక పిలుపు మేరకు స్థానిక సెంటర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక సెంటర్‌లో నిరసన ప్రదర్శన చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను చేస్తూ సామాన్య ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని నాయకులు విమర్శించారు. రైతుల ఆత్మహత్యలు పెరిగిననప్పటికీ ఈప్రభుత్వానికి స్పందన లేదన్నారు. ఏపీ రైతుసంఘం, కౌలురైతు సంఘం, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ కార్మిక సంఘాల నాయకులు సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నల్లజర్ల, జనవరి 26 : నల్లజర్ల మండలం దూబచర్ల ఎలైట్ హైస్కూల్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కలగర శ్రీలక్ష్మి తెలిపారు. ఏలూరు ఆయుష్ ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందిస్తారని మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటరు జాబితాలు లేక ఇబ్బందులు

తాళ్ళపూడి, జనవరి 26: తాళ్ళపూడి మండలంలో 44 పోలింగ్ స్టేషన్‌ల లోనూ తహసీల్దార్ కార్యాలయంవద్ద ఫైనల్ ఓటర్ల లిస్టులు పెట్టినట్లు అధికారులు ప్రక టించినప్పటికీ ఎక్కడా ఓటరు లిస్టులు కనిపించడం లేదని ఓటర్లు వాపోతున్నారు. పోలింగ్‌స్టేషన్‌ల వద్దకి వెలితే ఓటరు లిస్టులు బీఎల్‌వోల వద్ద ఉన్నాయని బీఎల్‌వోలు ఎక్కడున్నారని అడిగితే వారు సర్వేలో ఉన్నారని చెపుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఏదిఏమైనా ఓటర్ లిస్టులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.


కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో పాల్గొన్న కొవ్వూరు అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శ్రీనివాసరావు, న్యాయమూర్తులు


ఆర్డీవో కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేస్తున్న సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ


దేవరపల్లి: యర్నగూడెంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మంత్రి వనిత

అంబరాన్నంటిన జెండా పండుగ

కొవ్వూరు, జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలను కొవ్వూరు పట్టణ, మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో 9వ అదనపు జిల్లా జడ్జి డా.ఎస్.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి జీ.వి.ఎల్. సరస్వతి, జి.ధర్మారావు, జి.సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బా భారతి, న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సబ్‌కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొవ్వూరు హోలి ఏంజిల్స్ పాఠశాలలో కరస్పాండెంట్ వలియవీడు నెల్సన్ ఆంటోని ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు విల్లా గణేష్ శివప్రసాద్, పారేపల్లి సత్యనారాయణలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు విల్లా గణేష్ శివప్రసాద్, పారేపల్లి సత్యనారాయణ, తాతిని నాగేశ్వరరావులను సన్మానించారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సందేశాన్ని అందజేశారు. కొవ్వూరు జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొవ్వూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మేజర్ పరిమి శంకర్‌దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, కౌన్సిలర్లు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్, తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి. నాగరాజనాయక్, సబ్‌రిష్టార్ కార్యాలయంలో రిజిష్టార్ ఈ.వెంకటేశ్వరరావు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వి.జగదీశ్వరరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బి.స్వర్ణ శ్రీనివాస్‌నాయక్, ఆర్టీసీలో డిపో మేనేజర్ వై.వి.వి.ఎస్.కుమార్, కొవ్వూరు ఏబీఎన్, వీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో యాజమాన్యం తరపున తులసీ నిఖిలేష్, గృహనిర్మాణశాఖ కార్యాలయంలో ఏఈలు, పట్టణ, మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. భాష్యం పాఠశాలలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ గణతంత్ర దినోత్సవాన్ని ప్రారంభించారు.

నిడదవోలు: నిడదవోలు పట్టణంలో శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, డా. బీ ఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా రమేష్, బాలాజీ, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు తానింకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నం మురళీకృష్ణ, సత్యనారాయణ, తానింకి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం పట్ల అవగాహన ఉండాలి

దేవరపల్లి: ప్రతీఒక్కరూ రాజ్యాంగంపట్ల అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు. మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు, తాహసీల్దార్ కార్యాలయంవద్ద తాహసీల్దార్ రామకృష్ణ, ఎంఈవో కార్యాలయంవద్ద ఎంఈవో తిరుమల దాసు, పంచాయతీ కార్యాలయంవద్ద కడిమి వీరకుమారి, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలవద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, అంబేడ్కర్‌విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం


కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తలారి, చైర్‌పర్సన్ రత్నకుమారి


నిడదవోలు అంబేడ్కర్ విగ్రహం వద్ద జనసేన నాయకులు, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


తాళ్లపూడిలో జెండా వందనం చేస్తున్న గజ్జరం సర్పంచ్ రాంబాబు

పెరవలి: రిపబ్లిక్ డే వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థలు వద్ద ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజరాజేశ్వరి పతాకావిష్కరణచేసి జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన అధికారులకు పలువురు అభినందనలు తెలిపారు. అవార్డులు పొందినవారిలో మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న కోన వెంకటవేణు, ఇంజనీరింగ్ అధికారి రామచంద్రారెడ్డికి, కానిస్టేబుల్ సాంభకు పలువురు అభినందనలు తెలిపారు. ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్, జెడ్‌పీటీసీ కొమ్మిశెట్టి రామాంజని, ఎంపీడీవో రమేష్, తదితరులు వీరిని అభినందించారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా తీపర్రుకు చెందిన కరుటూరి సుబ్బారావు మనుమరాలు శ్రీనిక రాణి రుద్రమ్మదేవి వేషధారణ పలువురిని ఆకట్టుకుంది.

చాగల్లు: మండలంలో గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో జాతీయజెండాను గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొని ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బాల్‌బ్యాడ్మింటన్, క్రికెట్ జట్టు క్రీడాకారులను సత్కరించి అభినందించారు. కలవలపల్లిలో నూతనంగా నిర్మాణం చేసిన సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గంధ్రేతు సురేంద్రకుమార్, గారపాటి శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టా వీరాస్వామి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోను, ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోను గణతంత్ర వేడుకలు జరిగాయి. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు ఊనగట్లలో రూట్‌మార్చ్ చేశారు. అనంతరం జెండా వందనం చేశారు. స్థానిక సెంటర్‌లో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షురాలు ఏ.అరుణకుమారి జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో తహసీల్దార్ కే రాజ్యలక్ష్మి జాతీయజెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. డీటీ కే.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహంవద్ద జరిగిన కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. బహుజన రచయితల వేదిక రాష్ట్రసభ్యులు నేలపూరి రత్నాజీ రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. బీఎస్పీ నాయకులు, సీఐటీయు నాయకులు సుందరంబాబు పాల్గొన్నారు.

గోపాలపురం: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జెండా ఎగురవేశారు.

తాళ్ళపూడి : తాళ్ళపూడి మండలంలో పలు కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గజ్జరం గ్రామంలో సర్పంచ్ గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీ చిన్నబ్బాయి, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. తాళ్ళపూడి తహసీల్దార్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

'ఎందరో మహానుభావుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం'

దేవరపల్లి, జనవరి 26: ఎందరో మహానుభావుల త్యాగఫలితంతోనే స్వాతంత్ర్యం సాధించుకున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. దేవరపల్లి మండలం యర్నగూడెంలో సెంట్‌జోసెఫ్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవంలో భాగంగా జాతీయజెండాను మంత్రి వనిత ఆవిష్కరించారు. సెంట్‌జోసెఫ్ స్కూల్‌లో పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె తిలకించారు. రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, గ్రామ సర్పంచ్ బొంతా భరత్‌బాబు, ఉపసర్పంచ్ దొరబాబు, స్కూల్ ప్రిన్సిపల్ ఏర్పీ, ఫాదర్ థామస్, రవికుమార్, ఎంపీటీసీ బొత్సా చినబాబు, సత్తి జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో ఎంపీడీవో కార్యాలయంవద్ద ఎంపీపీ యల్లారేశ్వరి, తహ సీల్దార్ కార్యాలయం వద్ద, పోలీసుస్టేషన్ వద్ద జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంవద్ద వైస్ ఎంపీపీ ఎస్. సరోజ గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉండ్రాజవరం, సత్యవాడ, చివటం, తాడిపర్రు ఉన్నత పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

క్షయ రహిత సమాజం ఏర్పాటు చేద్దాం

నల్లజర్ల: క్షయ రహిత సమాజం ఏర్పాటు చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని వైద్య ఉద్యోగులు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీ.వి.వి. ప్రసాద్ అన్నారు. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహార కిట్లు అందించారు. నల్లజర్ల మండలంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కిషోర్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. నల్లజర్ల పోలీస్ స్టేషన్ వద్ద సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ సురేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచారు.

పలువురు అధికారులకు అవార్డుల ప్రదానం


జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న కొవ్వూరు తహసీల్దార్ బి. నాగరాజనాయక్, పట్టణ కానిస్టేబుల్ జి.వి.ఎన్.వి. అనీల్‌కుమార్


జిల్లా కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న నిడదవోలు ఎస్ఐ పి నాగరాజు, దేవరపల్లి ఎస్ఐ శ్రీహరిరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దిరాజు

కొవ్వూరు, జనవరి 26 : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత అవార్డులతో సత్కరించారు. అవార్డులు పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి జి.ఎస్.ఎస్. జవహర్ బాజీ, తహసీల్దార్ బి.నాగరాజనాయక్, డీఎస్పీ వి.ఎస్.ఎన్.వర్మ, కొవ్వూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ జి.వి.ఎన్.వి.అనిల్‌కుమార్, డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి. చంద్రశేఖర్, ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.ఎస్.కుమార్, ఆర్టీసీ డ్రైవర్ ఎం.బీమేశ్వరరావు, ఏపీఈపీడిసిఎల్ జూనియర్ ఇంజనీర్ కె.వి.వి.సత్యనారాయణ, కుమారదేవం గురుకుల పాఠశాల పీజీటీ సోషల్ డి.డి.శారద, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి.రామకృష్ణ, ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహ అధికారి ఆర్. చిరంజీవి, డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ కె.సుబ్బారావు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి. సోమరాజు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ, అగ్నిమాపక శాఖ ఫైర్ మ్యాన్ ఎం. ప్రకాష్‌బాబు, వాడపల్లి గ్రామ మత్స్య సహాయకులు తిగిరిపల్లి చక్రవర్తి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కె.ఏ.వి.ఎస్. ప్రసన్నకుమార్, డీఎల్‌డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ డి.రవి ప్రసన్నబాబు, గృహనిర్మాణ శాఖ కార్యాలయ డీఈవో కె.నాగేశ్వరరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి.సుకుమార్, సబ్‌ట్రెజరీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.రాణి, వాడపల్లి గ్రామ రైతు జీ.వి. సత్యనారాయణలకు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బాగంగా శ2దిక్రవారం రాజమహేంద్రవరంలో జిల్లా కలెక్టర్ మాధవీలత ప్రసంసాపత్రాలు అందించి సత్కరించారు.

నిడదవోలు: రాజమహేంద్రవరంలో జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత చేతుల మీదుగా నిడదవోలు పట్టణంలో విశిష్ట సేవలందించిన ఎస్ఐ పి.నాగరాజుకు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు.

దేవరపల్లి: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభకనపరిచిన దేవరపల్లి ఎస్ఐ శ్రీహరిరావుకు రాజమహేంద్రవరంలో జిల్లా కలెక్టర్ కే.మాధవీలత, ఎస్పీ జగదీష్ నుంచి అవార్డు అందుకు న్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ శ్రీహరిరావును పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు.

గోపాలపురం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దొండపూడి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పెద్దిరాజుకు జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఎంపికై గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ కే.మాధవిలత చేతుల మీదుగా ఉత్తమ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసంశాపత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. నేడు జిల్లాస్థాయి ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసంశాపత్రం అందుకోవడంతో ఎంపీడీఓ శ్రీదేవితోపాటు సహచర ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్దిరాజును అభినందించారు.

ఘనంగా మాజీ మంత్రి జవహర్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న టీడీపి రాజమహేంద్రవరం జిల్లా అధ్యక్షుడు కె.యస్.జవహర్

కొవ్వూరు, జనవరి 26: టీడీపీ రాజమహేంద్రవరం పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ మంత్రి కె.యస్. జవహర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొవ్వూరులో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య జవహర్ కేకు కట్‌చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య, రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. వైద్య శిబిరంలో బొల్లినేని కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బీపీ, షుగర్, ఆర్థోపెడిక్ సేవలను అందజేశారు. గీత ముళ్లపూడి దంత వైద్యులు డా. ముళ్లపూడి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో డెంటల్ సేవలు, ధన్వంతరి బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో ఉచిత వైద్యసేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, జోస్ అబ్బర్వర్, చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు బూరుగుపల్లి వీరరాఘవులు, వేగి చిన్నా, కొవ్వూరు మండల అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, పొట్రు శ్రీనివాస్, బిక్కిన ఫణీంద్ర, ఉప్పులూరి రాఘవులు, కోడూరి ప్రసాద్, కరుటూరి సతీష్, పసలపూడి బోసు, చావా శ్రీనివాస్, తదితరులు జవహర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఓటరు జాబితా పరిశీలన


గ్రామాధ్యక్షులకు ఓటరులిస్టులు అందిస్తున్న గంటాకృష్ణ

తాళ్ళపూడి, జనవరి 26 : రానున్న ఎన్నికల నేపథ్యంలో తాళ్ళపూడి మండల జనసేనపార్టీ అధ్యక్షుడు గంటా కృష్ణ ఆధ్వర్యంలో ఓటరు జాబితా పరిశీలనా కార్యక్రమం చేట్టారు. కొవ్వూరు నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం ప్రతి గ్రామాధ్యక్షుడు కృషి చేయాలని కోరారు. అనంతరం తాళ్ళపూడి మండలంలోని ప్రతి గ్రామాధ్యక్షునికి ఓటరు లిస్టులు పంపిణీ చేశారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

ఉండ్రాజవరం, జనవరి 26 : ప్రభుత్వం గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కానూరు, ఉండ్రాజవరం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 4.20కోట్ల రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోలాటి యల్లారేశ్వరి, జెడ్‌పీటీసీ గ్రంధి భాస్కరరామయ్య, వ్యవసాయ సలహామండలి సభ్యులు, వైస్ ఎంపీపీ సరోజిని, శెట్టి నవీన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉండ్రాజవరం, జనవరి 26: వెలగదుర్రులోని ఎంపీఎస్ రాజు వ్యవస్థాపకుడు ముదునూరి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు శుక్రవారం సుమారు 400 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ ముదునూరి నారాయణరాజు, పి.శ్రీనివాసరాజు, స్థానికులు రవీంద్ర రాజు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు, చిరంజీవిలకు అభినందన

కొవ్వూరు, జనవరి 26 : మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవులకు పద్మ విభూషణ్ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఏఎన్‌ఆర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.కె. రంగారావు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు వారికి 8 పురస్కారాలు లభించడంపై ఆనందం వ్యక్తం చేశారు. పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంగా వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవులకు రంగారావు అభినందనలు తెలిపారు.

జనసైనికుల ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం

తాళ్ళపూడి, జనవరి 26 : తాళ్ళపూడి మండలం తిరుగుడు మెట్ట గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డును గ్రామ జనసేన నాయకుల ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జనసేన మండల కార్యదర్శి, గ్రామ 12వ వార్డు మెంబరు పోతుల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలే దని స్వచ్ఛందంగా నైనా రోడ్డు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో శ్మశానవాటికకు వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏసులంక తాతారావు, గోతం శ్యాం, కూన చిన్నారావు, అచ్చన్న, దుర్గారావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్1	: కెప్టెన్ మిల్లర్, అయలాన్
వై.స్క్రీన్2	: సైంధవ్
దేవిశ్రీ(గాయత్రి)	: హనుమాన్
అనన్య	: గుంటూరు కారం
నిడదవోలు	
వీ మ్యాక్స్	: గుంటూరు కారం
రాధాకృష్ణ	: హనుమాన్
శ్రీగణపతి	: సైంధవ్
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	: గుంటూరు కారం
శ్రీరామ్ సినీ మ్యాక్స్	: గుంటూరు కారం
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్	: సలార్
శ్రీనివాస	: సలార్